

మొదట్లో సూర్యకాంతం రాఘవరావు చెపుతానన్న కథని విననంది. దీనికి కారణం అతను యితివృత్తాన్ని ముందు చెప్పెయ్యడమే అవుతుంది. అయితే రాఘవరావుకి సూర్యకాంతం మనస్తత్వం తెలియందికాదు. అందువల్ల వున్నట్టుండి కథను గబుక్కుని ప్రారంభించేశాడు. ఏమో ఏమనుకుందో, అతను చెప్పిన మాటల్ని వినడం మొదలెట్టింది కాంతం. అసలు లోకంలో వుంది ఆ బెట్టుసరి. వ్యభిచారాన్ని దోషంగా ఎంచి ఖండించే లోకమే దాన్ని గురించి వివరించేటప్పుడు ఎంతో శ్రద్ధనీ ఆసక్తినీ చూపిస్తుంది. కారణం అది వినేవారికే తెలియాలి.

*   *   *

స్నేహితులైన నాగరాజూ, మీరాసాహెబూ పెద్ద చెరువుగట్టుకు బయల్దేరారు చేపలు పట్టేందుకు. గేలాలు రెండింటినీ సరిచేసుకుని, ముక్తిపథంవైపు పురోగమించే మునిపుంగవుల్లా, కళ్లు ధ్యానతపస్సుమీద లగ్నంచేసి చెరో చోటా సుఖాసీను లయ్యారు. కదలికలేని నీళ్లల్లో వాళ్ల ముఖబింబాలతో పాటు గేలాలు ప్రతిబింబిస్తున్నాయి. మధ్యమధ్య మీరాకో కోరమీసాలూ నాగరాజుకో వాలుగూ పడుతూనే వున్నాయి. ఒక్కసారిమాత్రం నాగరాజుకి ఒక మట్టగిడస తగిలింది. మీరా పడిందేమో ననుకుని వుత్తి గేలం ఎత్తాడు. మళ్లా యిద్దరూ ఎరని తగిలించి గేలాలు నీటిలో వదిలారు. ఆ నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ మీరా అన్నాడు:

'నాగా, నాకో పదిరూపాయ లుంటే అప్పివ్వరా' అని.

'అమాంతం పిడుగులా అడిగావు: నీకు రూపాయ లెందుకురా' అన్నాడు నాగరాజు.

రూపాయలు కావాలనిమాత్రం చెప్పకలిగాడు గాని, అవి ఎందుకంటే చెప్పడమా మానడమా అని సంశయంలో పడ్డాడు మీరా.

'ఏం నసుగుతావే' అన్నాడు నాగరాజు.

'అబ్బే, ఏం లేదురా. పైకర్చుకి కావాలి. మళ్లా వారం పదిరోజుల్లో సర్దుతాలే' అన్నాడు మీరా.

'ఏడిశావు, ఏడిశ్శావు లని. ఏం, డాక్టరు గాని తెమ్మన్నాడా ఏం?' అన్నాడు నాగరాజు.

'అబ్బె వుత్తదిరా పైకర్చుకేరా. డాక్టరు అవసరం ఏముందిరా నాకు' అన్నాడు మీరా.

'ఇందాక పొద్దున్న ఆసుపత్రి మెట్లమీద ఖుర్రవాలేసుకున్నది నువ్వేగాదట్రా, అందుకని అనుమానించా' అన్నాడు నాగరాజు.

చింతా శ్రీరామచంద్రమూర్తి

సత్యాన్ని పసికట్టి లెంపకాయ కొట్టినట్టు అడుగుతే మీరా ఎక్కడికి తప్పించుకుపోగలడు? పకపక నవ్వుతూ పళ్లికిలించాడు.

'దానికిరా, మందిప్పిస్తున్నానులే-నాకెందుకు' అన్నాడు మీరా దండ సర్దుకుంటూ.

'దేనికి? పెళ్లానికా, పైమనిషికా' అన్నాడు నాగరాజు.

'దానికేరా. కలీమున్నీసాకి' అన్నాడుమీరా.

'అవునులే. స్వంత పెళ్ళానికి రోగం వస్తే మందుకూడా. యిప్పిస్తాము' అన్నాడు నాగరాజు.

'పై మనిషైతే అయింది గాని నేనంటే ఎంత యిదిరా. ప్రాణంకంటె ఎక్కువగా చూసుకుంటుంది. వంటిమీద యీగ వాల్తుందా ఏమిటి' అన్నాడు మీరా.

'ఎంత ప్రాణం యిస్తేమాత్రం అల్లాంటి దాన్నిరా చేరదీయడం' అన్నాడు నాగరాజు.

'అదంతా పెద్దగొడవరా' అన్నాడు మీరా.

'చెప్పకూడదేమిటి' అన్నాడు నాగరాజు.

'చెప్పడానికేముందిరా. నేను నా అంతట దాన్ని కోరలేదురా. అదే నన్ను కోరింది. కోరక ఏంచేస్తుంది. దాని మొగుడల్లాంటివాడు. ఇంతకీ అది నన్ను డబ్బు అడిగిందా, చాకిరీ చెయ్యమందా? నామీద మనసు వుందంది. దానంతట అది వచ్చి వలపు చూపిస్తే నేనెల్లా తప్పించుకుపోగలను? దానింట్లో నన్నో మహారాజులా చూస్తుంది. కట్టుకున్న పెళ్ళాం చేస్తుందా? కన్నతల్లి చేస్తుందా అంత చాకిరీ?' అని గేలం ఛ్రుమని లాగాడు. ఇంతాచేసి దానికో చేదుపరిగి తగిలింది. అదను చూసుకుని నాగరాజు చుర్రుమని అంటించాడు.

'ఏంరా, దేముడు కళ్యాణంలో తాషామ్రా దానిగుమ్మంలో బద్దలుకొట్టేవేమిట్రా, నీబలాన్ని చూసి మనసుపడడానికా' అన్నాడు నాగరాజు.

'అబ్బే అదికాదురా. అసలా మనిషిని నేనెరగను. ఒకరోజున సాయంత్రం చంద్రంగారి గంగరాజు కాపు ఎదురుపడి మల్లెపువ్వులున్నాయా అన్నాడు. ఉన్నాయన్నాను. అల్లాఅయితే రాత్రికి నక్కివేసి ఓ పెద్ద దండ గుచ్చి ఫలానా యింటిదగ్గరుంటాను పట్రా అన్నాడు. సరేనని, రాత్రి భోజనంచేసి, దండ పుచ్చుకుని అతను చెప్పినవీధికెళ్ళి ఆ యింటిదగ్గర చూశాను. అతను రాలేదు. తలుపుదగ్గర నిలబడి యీ దండ ఫలానా వారు యిమ్మన్నారని చెపుదామని అనుకుని ఎందుకొచ్చిందిలే అని వూరుకున్నాను. కాలం గడిచినకొద్దీ నాకు కునికిపాట్లు రావడం మొదలెట్టాయి. లాభంలేదని తలుపు దగ్గిర పిల్చాను. ఎవరో ఆడమనిషి మూలుగుతూ వచ్చి గడియ తీసింది. సన్నటి గొంతుక దానిది. 'అవసరం తీరిందికదా అని యింత పొద్దుపోయి వచ్చావు. ఇదేనా పెద్దకాపుల పెద్దరికం' అంది. మొదట్లో పరిస్థితి అర్థంగాక యిల్లా అంటుందేమిటి అనుకున్నాను. అయితే ఆచీకట్లో నా మొహం దానికి కనపడివుండదు. అందుకని నేనే పెద్దకాపునని అనుకుని వుంటుంది. అయినా యింకా ఏమంటుందోనని నేను నోరు మెదపలేదు. 'ఏదీ డాక్టర్ని తీసుకువస్తానన్నావా' అంది. 'ఇది నా అవసరం కాని నీ అవసరమా మరి? ఆడది మగాణ్ని పిలిస్తేనే అంత. అల్లాంటిది నీమీద మనసుందని. నా శరీరాన్నంతా నీకు వప్పగిస్తే తగినశాస్తి చేశావు గంగరాజూ' అంది. ఇక వూరుకుంటే లాభంలేదని నేను గంగరాజుని కాదని అనకలిగాను. మరి గంగరాజువి కాకపోతే ఎవడవో సింగరాజువి, ఇంతఅర్థరాత్రి వేళ యిక్కడికెందుకొచ్చావంది. నేను సంగతంతా చెప్పాను. 'ఓమూల చస్తూంటే సంధి మంత్రంలాగ యిదేం గొడవ? పరీక్షచేసి మందిస్తుందని, ఆడాక్టరమ్మని తీసుకుని తనని రమ్మంటే మీ కాపుకి శృంగారం కావాల్సివచ్చిందా? భేషుగ్గా వుందికదూ వ్యవహారం' అంది. ఆ క్షణంలో నాకర్థమైంది కథ అంతాను. మరి అయితే వెడతానని యివతలకి అడుగువేశాను. నీ పేరెవరంది. నా పేరు మీరా అన్నాను. 'అయితే మావాడివేనన్నమాట. మీరా,నువ్వేమీ అనుకోకుండా వుంటే ఓవిషయం చెపుతాను, చేసి పెడతావా' అంది. చెప్పు అన్నాను. చేతులో మనుషులెవరూ లేరు, వేడివేడి కాఫీ తెద్దూ అణా యిస్తానంది. అల్లాగే తెస్తానన్నాను. లోపలికి వెళ్ళి గ్లాసూ అణా తెచ్చి దీపపువెల్తురులో నాచేతికిచ్చింది. అప్పుడు చూశానురా దాని అందం, మా భలేమనిషిరా' అన్నాడు గేలంమాట మరిచిపోయి.

'దాని అందంమాట వర్ణిద్దువుగాని. తర్వాత జరిగింది చెప్పరా' అన్నాడు నాగరాజు.

'ఏంజరిగింది. కాఫీ తెచ్చాను. 'నీకు బోలెడు పుణ్యం. చచ్చిపోయేదానికి మంచి వుపకారం చేశావు; నీఋణం తీర్చుకోలేను, అంది. ఇదేం పెద్దభాగ్యమూ, జ్వరంతో బాధపడుతూండి, యీ పనిచెప్పావు. మరివెళ్లొస్తానని యివతలకి అడుగు వేశాను. అప్పట్లో దాని యీ బ్రతుకు ఏమీ నచ్చలేదురా. ఆయినింటిపిల్ల, మొగుణ్ని కాదని యీ వ్యభిచారానికి ఎందుకు దిగిందని మాచెడ్డ బాధపడ్డాను. అయితే అప్పట్లో దాని విషయం పూర్తిగా తెలియదురానాకు. ఇప్పుడా – అంతా తెలిసింది. ఒకనాటిదా మరి? ఆరునెలలైంది.' అన్నాడు మీరా.

'అవును. ఇంటిమాటే మరిచిపోయి అక్కడే పడుతున్నావు' అన్నాడు నాగరాజు.

'ఆ విధంగా మా యిద్దరికీ మొదటి పరిచయం ఏర్పడింది. తర్వాత ఎన్నో పర్యాయాలు వూరేగింపుల్లోనూ, మల్లెపూలమ్మినపుడూ అది నన్ను చూసింది. నవ్వింది. కన్నుతో సైగచేసింది. చేత్తో పిలిచింది. ఒకసారి ఏమిటో విషయం అని వెళ్లాను. సరాసరి పడకటిల్లోకి తీసుకుపోయింది. మీ పెద్దకాపు రావడం లేదేమంది. నాకొక్కడికేం ఖర్మ, ఆయన అందరికీ పెద్దకాపే అన్నాను. ఆయనమాటే చెబుతున్నాను అంది. నాకేం తెలుసన్నాను. ఆరోజున మల్లె పూలదండ పంపించడంతో సరి. మళ్లా అయిపులేదంది. కారణం తెలియదంది. నీశరీరం పాడైందని తెలుసుకుని, భయపడి, తన చనువునీ, మనసునీ అఖరుసారి నీకు తెలియ పరుద్దామని హంగుచేసి వుంటాడన్నాను. ఇన్నాళ్లు పని చెయ్యగా లేంది యిప్పుడొచ్చిందేం. మంచిమాటన్నావు అంటూ గమ్మత్తుగా మాటాడిందిరా మెరుపులా మెరిసి, దగ్గరగా తీసుకుని, సందిట్లో పట్టుకుని ముద్దెట్టుకుందిరా" అన్నాడు మీరా సన్నగా నవ్వుతూ.

'అంతే. ఆరోజునుంచీ దానింటికి వెళ్ళడం అలవాటైంది. దాన్నిగురించి అన్నీ అడిగి తెలుసుకున్నాను. దానికి భూమివుంది. తిండానికి గింజలొస్తాయి. అంతేకాదు. పెళ్లయింది. ముస్తాఫాగాణ్ని ఎరగవూ' అన్నాడు మీరా గేలాన్ని ఆడిస్తూ.

'ఏమిటీ ముస్తాఫాగాడు దాని మొగుడా సరిసరి, మరి వాణ్నెందుకు చూడదురా సరిగ్గాన అన్నాడు నాగరాజు.

'ఏం సరిగ్గా. వాడి వుద్యోగంమంద. నెల పాతికరోజులు పై డ్యూటీలే. కాలంలో, పిల్ల ఎల్లా వుండగల్దురా. మొదలెట్టక ఏం చేస్తుంది తిన్న తిండిఅంతా ఏమవుతుంది. ఆలోచించరా అన్నాడు మీరా.

'బాగానేవుందిఅంతాను. మరివాడు రాడురా యింటికి' అన్నాడు నాగరాజు.

'ఎప్పుడో నెలకోసారి. మనసు విరిగిపోయింది ఏమో. ఎప్పుడూ ఆ ఆఫీసులోనే ఏడుస్తాడ అన్నాడు మీరా.

'మంచికథే చెప్పావు. అయితేమనకోమాట నీ పెళ్ళాన్ని వదిలేసి నట్టేనా' అన్నాడ నాగరాజు.

'తప్పు. తప్పు అల్లాంటి మాటలాటకు. దాన్ని ఆరునెలలు కాదు, ఆరు సంవత్సరాలు వదిలేసినా అంతే. అల్లాగే మాడుతుంది గాని-పూర్వకాల పిల్ల లే' అన్నాడు మీరా.

'అంతే నంటావా' అన్నాడు నాగరాజ నవ్వుకుంటూ.

'పదిరూపాయల మాట చెప్పావు కాదు అన్నాడు మీరా.

'ఇస్తాలే' అన్నాడు నాగరాజు.

సాయంత్రం పడటం మూలాని గేలాల చెర్లోంచి పైకిలాగేశారు. లోకంనించి సూర్యుడ వెళ్లిపోవడానికీ, చంద్రుడు రావడానికీ ప్రయ త్నం చేస్తున్నారు. పోదామంటే పోదామన కున్నారు. గేలాలూ, చేపలబుట్టలూ చంక పెట్టుకున్నారు. మీరా అటువైపూ, నాగరాజ యిటువైపూ పేర్రాజుగారి తోటకు అడ్డుప వెళ్లిపోయారు.

* * *

తెల్లవారింది. పని మనుషులు ఎవరి పనుల్లో వాళ్లు వెళ్లిపోతూన్నారు. పనిలేని బద్ధకస్తుల కత్తులుతీసి పిల్లల్ని పిలుస్తున్నారు, క్షౌరం చెయ్య డానికి. చల్ది గంజితాగి బంగారి మీరా యింటి వచ్చింది. వాడి భార్య రత్నాబీగం అప్పుడె ముఖం కడుక్కుని చల్ది గంజిదగ్గర కూచుంది.

'ఏం యిల్లా వచ్చావు బంగారీ' అంది రత్నాబీగం.

'ఏం రాకూడదా' అంది బంగారి.

'అబ్బే రాకూడదని కాదు. నేనే వద్దామనుకుంటున్నాను' అంది రత్నాబీగం.

'ఎందుకోసం' అంది బంగారి.

'చెప్తాలే. ముందు నువ్వెందు కొచ్చావో చెప్పుదూ' అంది రత్నాబీగం.

'వెంకటసుబ్బయ్యగారి నువ్వుచేలో కలుపు తియ్యాలిట. ఊరికే కూచుంటే ఏం వస్తుందీ. వస్తావేమోనని వచ్చాను' అంది బంగారి.

'ఓహో తప్పకుండాను. తిండి లేనిదానికి తిండి పెట్టినదాని వవుతావు. నీ కెంతేనా పుణ్యంలే' అంది రత్నాబీగం.

బీగం గంజితాగడం పూర్తి అయింది. ఇద్దరూ రోడ్డెక్కి, మళుపులో పాక వెనకాల ఏర్పడిన సందులోంచి బాడవలోకి దిగి చురుగ్గా నడుస్తూ వెళ్లిపోయారు. నువ్వుచేలు చిదికిన గుడ్డ పీలికల్లా అతి తేలిగ్గా బలహీనంగా వున్నాయి. కలుపు తీస్తోందన్న మాటే కాని బంగారి మనస్సంతా యితరత్రా పని చేస్తోంది. ఏమంటే రత్నాబీగం మనిషి యిదివరకులా లేదు. మొహంలో వింత అందం వచ్చింది. బాగుంది. వంట్లో బలంగా, ఆరోగ్యంగా వున్నట్టు కనుపిస్తోంది. ఇదివరకంటె మంచి చీర కట్టుకుంది. దీనికి కారణం ఏమిటని బంగారి ఆలోచన. మీరాగాడు ఇంటికి సరిగ్గా వస్తున్నాడేమోనని సరి పెట్టుకుంది.

'ఏమిటి ఆలోచిస్తున్నావ్' అంది రత్నాబీగం.

'అబ్బే ఏం లేదు. నిన్నుగురించే' అంది బంగారి.

'నన్నుగురించే ఏమిటి' అంది రత్నాబీగం.

'మీరా వస్తున్నాడా యింటికి? మంచి చీర్లు కడుతున్నావ్' అంది బంగారి.

'ఆయనెల్లా వస్తాడు. దేన్నో మరిగాడుగా' అంది రత్నాబీగం.

'పొట్ట ఎల్లా గడుస్తోంది మరి' అంది బంగారి.

'ఏం చెప్పను. నానా అవస్తా పడుతున్నాను' అంది బీగం.

'చీరెవరుకొన్నారు' అంది బంగారి.

'నేనే' అంది బీగం.

బంగారి యింక ఏమీ ప్రశ్నించలేదు. సూర్యుని తీక్షత ఎక్కువవడంచేత నెత్తిమీద చీర చెంగులు పరుచుకుని కలుపు తీస్తున్నారు. బంగారి వెన్నలాంటిమనిషి. తనకు హృదయం యిచ్చిన మనిషి. రత్నాబీగం ఎందుకో కళవెళ మరుగుతోంది. ఏదో చెప్పవలసిన విషయాన్ని మరుగుపరిచి అసత్యం ఆడినట్టుగా బాధ పడ సాగింది. చీరెవరుకొన్నారు? తనే? ఉత్తది. తను కాదు. తనెల్లా కొనగలదు? తనకి డబ్బేదీ? ఆ పుణ్యాత్ముడు కొన్నాడు. ఆయన—రత్నాబీగం కంఠంలో తడి ఆరిపోయింది.

'నా కోసం వద్దామనుకుంటున్నా నన్నా వెందుకు' అంది బంగారి.

'పదికూ పాయిలు కావాలి. సర్దుతావేమోనని' అంది బీగం.

'ఏమిటా అవసరం' అంది బంగారి.

'డాక్టరమ్మకి నీకూ ఏమైనా పరిచయం వుందా' అంది బీగం.

'లేకేం' అంది బంగారి.

'ఓసారి పరీక్ష చేయించుకోవాలి' అంది బీగం. ఎందుకో రత్నాబీగం గుండె అదటుగా కొట్టుకోవడం మొదలెట్టింది. తనెంత అబద్ధం ఆడింది? చీరెవరు కొన్నారన్న బంగారితో అసలు విషయం దాచి అసత్యంఆడిన తనకి ఆమె అవసరం కావలసివచ్చింది. ఛా వెధవ బ్రతుకనుకుంది. లోపటినించి ఆందోళనతోపాటు దుఃఖం, అసహ్యంతోపాటు ఉక్రోషం పైకి ఎగతన్నుతున్నాయి. ఇంకా ఆ విషయాన్ని కడుపులో దాచి తాళం వెయ్యకూడదనుకుంది. తాళం తీసింది. హృదయ కవాటం తెరుచుకుంది. పిడుగులా అడిగింది.

'అక్కా! వ్యభిచారం దోషమా' అంది బీగం.

'ఏం అల్లా అడుగుతున్నావే' అంది బంగారి.

'మరి యీ పేదరాలికి చీర లెల్లా వచ్చాయి. నాకు పాపం రాదంటావా' అంది బీగం కళ్ల వెంబడి నీళ్లు కారుస్తూ.

బంగారి మాటాడలేదు.

'ఈపని మొదలెట్టాకనే నాకు కడుపునిండా కూడు దొరుకుతోంది. మనిషిలా కనిపిస్తున్నాను' అంది రత్నాబీగం.

'కాని పైకి పొక్కనియ్యకు. అవతల మనిషితో జాగ్రత్తగా వుండమని చెప్పు' అంది బంగారి.

'ఎవరో కాదు. మనవాడే' అంది బీగం.

'ఎవరు' అంది బంగారి.

'నాగరాజు' అంది రత్నాబీగం.

'ఆఁ నాగరాజా' అంది బంగారి.

'అవును నాగరాజే. అగసే చీర కొంట. కాలే కడుపుకోసం పాప పుణ్యాల్ని భూమిలో పాతిపెట్టాను. ఎల్లకాలమూ యిల్లా జరిగితేనా' అంది రత్నాబీగం.

'జరక్క ఏం చేస్తుంది? అసలు కలిసేటప్పుడు రేఖ బాగుండాలి. బాగుంది లెద్దూ, కట్టుకున్న మొగుడు తిండి పెట్టకపోతే ఎంత కాలమని వస్తుండడం' అంది బంగారి.

'భరించడమా. ఆరోజుల్లో వారానికొకసారి కాని శుభ్రమైన తిండి దొరికేది కాదు. అతగాడు దానింట్లో వెళ్లి కూచునేవాడు. కొన్నాళ్లు చూశాను. ఆఖరుకి సిగ్గువిడిచి ముసుగు తెరని సడలించి, ఆయిదారిళ్లల్లో దాసీ పనికి కుదిరాను. అయితే ఏం? నా రెక్కల కష్టమే కాని పొట్టకి సరిపోయే భోజనం దొరికేది కాదు. మీరా వారానికో పదిరోజులకో ఓసారి యింట్లోకి తొంగిచూసేవాడు. కాళ్లనొప్పులుగావున్నాయి, పట్టమనేవాడు, దయ కలిగిందా ఓ అర్థో, రూపాయో యిచ్చేవాడు.

'ఇల్లా వుండగా కార్తీకంలో పున్నంనాడు రాత్రి ఓమనిషి మాయింటికి వచ్చాడు. అప్పుడే భోజనంచేసి అరుగుమీద చుట్ట కాల్చుకుంటూ కూచున్నాను. ఒక్కదగ్గు దగ్గాడు. ఎవరు వారన్నాను. నాగరాజుని అన్నాడు. ఇంత రాత్రి వేళ వచ్చేవేమన్నాను. నీకోసమే అన్నాడతను. నేను నాగరాజుని ఎరుగుదును. అసలు స్వభావికంగా దయా జాలీ వున్నమనిషి. ఎంతో ఆప్యాయంగా కూడు తిన్నావా అన్నాడు. తిన్నానన్నాను. నువ్వు తిన్నావా అన్నాను. తిన్నానన్నాడు. నాజీవితం యిల్లా తయారైసందుకు చాలా ఓదార్పుగా మాట్లాడాడు. ఏమిటో అతను మాట్లాడినంతసేపూ ఎంతో హాయిగావుంది బంగారీ' అంది రత్నాబీగం.

'తర్వాత తర్వాత' అంది బంగారి.

'ఏం వండింది మీఅమ్మ' అన్నాను. వంకాయ పచ్చిపులుసు. దానికీ ఓకన్ను గుడ్డి. రాత్రి పడితే కనపడదన్నాడు నాగరాజు. మీరాగా డొస్తున్నాడా అన్నాడు. వారంరోజుల కోసారి అన్నాను. ఎందుకో చుట్టూ కలియ వెతికాడు. జనసంచారంలేక పున్నమి వెన్నెల పిండార పోసినట్లుంది. బీగం, నువ్వు ఏమీ అనుకోకుండా వుంటే నేను ఓవిషయం చెపుతానన్నాడు. సరేనన్నాను. చెప్పాడు. డబ్బెక్కువై పోయినబోగం పిల్లకెందుకు, కూడులేని నీకే యిస్తానన్నాడు. ముందు సంశయించాను. తప్పేమో ననుకుని భయంతో వణికిపోయాను. తర్వాత భయం భయంగా కలిసిపోయింది. నేను నాగరాజు కౌగిట్లో వున్నాను. ఏం చెయ్యను? ఆకలికడుపు, యీ పనికి దింపింది' అంది రత్నాబీగం.

'నెలకు ఎంత' అంది బంగారి.

'పదిహేను, అంది రత్నాబీగం.

'మరి యీ నెల యివ్వలేదూ' అంది బంగారి.

'నిన్న మీరా పదిరూపాయలు బదులడిగాడుట. అంచేత స్నేహితుడు తన పెళ్లాంతో సంబంధం పెట్టుకున్నాడనే అనుమానం కలక్కుండా వుండాలని నా కాపదం రాశాడు' అంది బీగం.

'అవఁసం అవను. నాగరాజు చాలా తెలివైనవాడు. ఏం తెలివైతేం లే. వాడి పెళ్లాం పోవడంతో మనిషి మారిపోయాడు' అంది బంగారి.

'అగొడ వేమిటి' అంది రత్నాబీగం.

'ఏముంది అదంతా విచిత్రమైన కథలే. వాడికి మామూలుగానే పెళ్లయింది. ఆపిల్ల మంచి చెలాకీగా వుండేది. మాణిక్యం అని దానిపేరు. అది వాళ్ళ వూళ్ళో ఎవరినో ఏరుకుండిట. వాళ్ళమ్మా బాబూ ఆ సంబంధం వద్దని వీడికి కట్టబెట్టారు. ఏం చేస్తుంది. అమ్మవారి గుడికి జాతరకి తీసికెళ్ళిన మేకపిల్లలా వచ్చింది కాపరానికి. ఒకవారం రోజులు వీడితో కాపరంచేస్తే రెండునెలలు అక్కడ మకాం. ఆయనగారితో దానికి సంబంధం వున్నట్టు ఆనోట ఆనోట పాకింది. చివరకు నాగరాజు చెవులోనూ పడింది. ఇక్కడే ఓ రోజున రాత్రికి రాత్రి మాణిక్యం కలరావచ్చి చచ్చిపోయిందన్నారు. అంతే. ఆ

విషయంవల్లే, వాడికి పిల్లనెవ్వరూ యివ్వలేదు అప్పట్నించీ' అంది బంగారి.

'మందెట్టి చంపారంటావా' అంది బీగం.

'అల్లా అనుకున్నారు. ఎంతమట్టుకు నిజమో భగవంతుడికి తెలియాలి. ఇష్టంలేని పెళ్ళిళ్ళు చేసి అల్లాగే గొంతుకులు కోస్తారు' అంది బంగారి.

సూర్యుడు నడినెత్తికొచ్చాడు. కలుపు తీసి సంత తీసి రోడ్డెక్కి బంగారీ, బీగమూ చెరో వైపూ దారి తీశారు.

* * *

మట్ట మధ్యాహ్నం మధ్య సావిట్లో కూచుని భోగం రంగసాని తమలపాకులు వేసుకుంటోంది. రెపరెపా అక్కడికి వచ్చింది బంగారి.

'చెల్లెలా, యిల్లా వచ్చావేం లోపటికిరా' అంది రంగసాని.

'ఊరికే నే' అంది బంగారి లోపటికి వెళుతూ.

'అబ్బే వూరికే రావు. అబద్ధం ఆడకు' అంది రంగసాని.

'పదిరూపాయలుంటే యిస్తారని వచ్చాను' అంది బంగారి.

'ఏం గుమాస్తాగారు యివ్వలేదూ నీకు. అసలు మొగుడు మిలటరీలోకి పోతే పోయాడుగాని, మా మంచివాణ్ని పట్టావులే' అంది రంగసాని.

'ఏమిటి పంతులుగారినా? ఎన్నడయినా ఆయన్ని డబ్బడిగానా నేను' అంది బంగారి.

'డబ్బెక్కువైపోయిందా ఏం' అందిరంగసాని.

'ఆయన స్నేహం దొరికితే చాలనుకుని ఆయన పంచ చేరాను నేను. అంతే కాని వెధవ డబ్బు. నా రెక్కలు చల్లగా వుండాలి కాని, ఆ మహారాజునా అడగడం' అంది బంగారి.

'ఆయనే వచ్చేవాడా నీ యింటికి, లేకపోతే నువ్వే వెళ్ళేదానివా అక్కడికి' అంది రంగసాని.

'ఇల్లాగా అల్లాగా కూడాను. ఇద్దరమూ రికామీ మనుషులమే ఏమయితే ఏంలెండి. అంతా బాగానే వుందిగాని, భగవంతుడు నా పాలిట లేడు. ఆయన వాళ్ళ వూరు వెళ్ళిపోతారుట- నన్ను కూడా తీసుకుపొమ్మన్నాను. అక్కడ తెలిసినవాళ్లు చాలామంది వున్నారు, నువ్వు రావద్దన్నారు. ఏంచెయ్యను ? ఇదంతా నాఖర్మ' అంది బంగారి గుడ్లనీరునింపుతూ.

'అంత మంచివాడా' అంది రంగసాని.

'మరి డబ్బుకి ఆశించీ, కామానికి లొంగి పోయీ, మేం మా సంబంధాన్ని ఏర్పరచుకో లేదు. అదంతా ఓ గొప్పవిషయం. నేను మాటల్లో చెప్పలేను' అంది బంగారి.

'నాకు శెట్టిగారు చెప్పలేదు సుమా, పంతులు గారు కొట్టులోంచి వెళ్ళిపోతున్నట్టు' అంది రంగసాని.

'ఏం' అంది బంగారి.

'తెలియదేమో. అయితే నీకూ ఆయనకూ ఎల్లా కలిసింది?' అంది రంగసాని.

'ఎల్లా కలియడమేమిటి. అప్రయత్నంగా అనుకోకుండా కలిసిపోయింది. ఈవూరు వచ్చినప్పట్నించీ కూడా, ఆయన పాలు నాదగ్గరే పుచ్చుకునేవారు. ఓరోజున మామూలుప్రకారం పొద్దున్నే పాలు తీసుకువెళ్ళాను. ఏదో ఆలోచిస్తూ ఆయన గదిలో చాపమీద కూర్చుని వున్నారు. ఎప్పుడువెళ్ళినా నాకేసి అదోమాదిరిగా చూసేవారు. ఆరోజున కూడా ఆయన అల్లాగే నాకళ్ళల్లోకి వింతగా చూడడం మొదలెట్టాడు. బంగారీ! నువ్వు ఏమీ అనుకోకుండా వుంటే నీతో కొన్ని మాటలు మాట్లాడాలి. తీరుబడి చేసుకువస్తావూ అన్నారు.ఆయనమాటల్లో వున్న తీపితనం, నేనెక్కడా చూడలేదు. అల్లాగే నండి అని నేను మరిరెండు రోజులకి వెళ్ళాను. చీకటిపడింది. ఆయన గదిలో ఆ చాపమీదే కూర్చునివున్నారు. ఆ సమయంలో నాకాయన ఓ గొప్ప ప్రభువులా కనిపించారు. ఆయనలో ఏదోమాటలతో చెప్పలేనిదివ్యత్వం అవుపించింది. లోపలికిరా బంగారీ అన్నారు. నేను వెళ్ళాను. నీభర్తని గురించి తెలుసుకుని చాలా విచారించాను. మిలిటరీలోకి పోయాడుట కాదూ అన్నారు. అవునన్నాను వాడికన్నులు తినలేక విసిగిపోయిన నేను వాడు పోవడమే మంచిదని ఎన్నిదేవతలకి మొక్కుకున్నానో! జ్ఞానశూన్యుడైన మానవుడు భూమిమీద వుండడం మంచిది కానేకాదు. స్త్రీని హింసించే పురుషుడూ, పురుషుణ్ణి హింసించే స్త్రీ నరరూప రాక్షసులు అన్నారు ఆయన. అప్పటి ఆయన ముఖంలో ఏదో వెలుగు ప్రకాశించింది.

'నేను చొరవచేసి అడిగాను, అమ్మగారు ఏ వూళ్ళో వున్నారని. ఆయన నిట్టూరుస్తూ తన

చరిత్రనంతనీ చెప్పుకొచ్చారు. చదువుకునే రోజుల్లో, ఆయన ఒక అమ్మాయిని ప్రేమించారుట. దానికి ఆ అమ్మాయీ అంగీకరించింది. కాని యీాయన తలితండ్రులు మాత్రం కట్నానికి ఆశపడి ఆ వివాహాన్ని మొదట్లో అవనీయలేదనీ, ఆ కారణంగా ఆ అమ్మాయికి మనోవ్యాధి అంకురించి క్రమంగా క్షీణించిపోయిందనీ, ఆఖరుదశలో ఆయన తల్లిదండ్రులు యిష్టపడి ఎంత చెప్పినా, ఆ అమ్మాయికి యీ సామాజికులపై విశ్వాసం కుదరక ప్రాణాలు విడిచిందనీను. దాన్నిగురించి, ఆయనమనస్సులో ఎంత కుమిలిపోయాడో లెఖ్ఖలేదు. ఆ కారణంచేతనే అప్పట్నించీ ఎన్ని సంబంధాలొచ్చినా వివాహానికి అంగీకరించలేదు. ఆ అమ్మాయి హృదయమూ, మనసూ, అందమూ ఆయనలోని మానవత్వాన్ని అంటిపెట్టుకుని అల్లాగే బాధించివేశాయి. అయితే, ఆయనకప్పట్నించీ ఓ అభ్యాసం అయింది. ఆయనలో దివ్యస్మృతుల్ని రేకెత్తించిన ఆ అమ్మాయి ముఖంలాంటి ముఖం యీ విశాల భూవలయంమీద ఎక్కడైనా కనుపిస్తుందేమోనని పొంచి పొంచి చూస్తున్నారుట.

'ఆ రాత్రివేళ ఒంటరిగా వున్న నాతో ఆయన ప్రస్తావన చేశారు. హృదయాన్ని విప్పి, బంగారీ! నీ కళ్ళల్లో ఆ అమ్మాయి అందం వుంది. నీహృదయంలో ఆ అమ్మాయి సుగుణాలున్నాయి. నిన్ను చూసినప్పుడల్లా నాకు పోయిన ప్రాణం లేచివస్తోంది అని చెప్పారు. ఆ తియ్యటి మాటలు నాకు గిలిగింతలు పెట్టాయి. హృదయ పూర్వకంగా మీరు యీ దాసిని అనుగ్రహించండన్నాను. ఆ రోజునుంచీ నాకీ లోకంలో ఆయనొక్కరే కనిపిస్తున్నారు' అంది బంగారి.

'కాశీమజిలీ కథలాగుందే' అంది రంగసాని.

'ఏంకథ అయితే లెద్దురూ. నావి సాలు బాగు లేవు. ఆ మహారాజు వెళ్ళిపోతాట్ట' అంది బంగారి ఏడుస్తూ.

'అయితే యేంలే. అక్కణ్ణించి అప్పుడప్పుడు వస్తూండమను' అంది రంగసాని.

'అల్లాగే అనుకుంటున్నాను' అంది బంగారి లేస్తూ.

అది వచ్చినపని పూర్తి అయింది. బంగారి రోడ్డుమీదకూ, రంగసాని ఇంట్లోకీ దారితీశారు.

* * *

ఉదయం అయింది, కలీ మున్నీసా దగ్గర బయలుదేరిన నర్సు బంగారినీ, రత్నాబీగాన్నీ పలకరించుకుంటూ రంగసాని మేడదగ్గరకివచ్చింది. మేడ ఎక్కుతూ అనుకుంది. యింత సామ్మెలా గడించిందీ అని? ఎలాగడిస్తుంది? తరతరాలుగా వస్తున్న అలవాటు ప్రకారం విటుల్ని రానియ్యడమూ పోనియ్యడమూను. సంచులికి సంచుల్ని దానివాళ్లో వొలకపోస్తారు. శరీరం సడిత్తే సడిలిందిగాని దానికేం మహారాణీ అనుకుంది. ఇంతలో రంగసానే మేడమీంచి ఎదురుపడింది.

'ఏం రోజా! యింత పెందరాడే వచ్చేవేం' అంది రంగసాని.

'రాత్రి బాధపడ్డారని డాక్టరుగారికి కబురొచ్చింది. వెంటనే యిక్కడ పడ్డాను' అంది రోజా.

'ఎవరు పంపించారు కబురు' అంది రంగసాని.

'ఇంకెవరు సెట్టిగారు' అంది రోజా.

'అనుకున్నానులే. నేనంటే ఎంతప్రేమో. నిజానికి నా అవసరం లేదాయనకు. నాలాంటి ముసిల్దాం ఖర్మ. మొన్ననే నాలుగో పెళ్ళి చేసుకున్నాడు. చక్కని చుక్కలాంటిపిల్ల. పద్ధెనిమిది కంటె ఎక్కువుండవు. ఒళ్లంతా బంగారం మలామా చేయించాడు' అంది రంగసాని.

'మీది ఎన్నాళ్ళ పరిచయం' అంది రోజా.

'అబ్బో యీనాటిదా. మా అమ్మమ్మని వాళ్ల తాతయ్య చేరతీశాడు. మా అమ్మని వాళ్ళ తండ్రి. ఇప్పుడు ఈగున తలాటంలో నేను' అంది రంగసాని.

'అంతా బాగానేవుంది కాని, మీరింక అట్టే ఎవ్వరినీ చేరదీయకూడదు. వయస్సు ముదిరిన కొద్దీబలం తగ్గి, వున్న ఆరోగ్యం కాస్తా చెడిపోతుంది' అంది రోజా.

'కబర్లంటే చెప్పావుకాని 'నన్నెరుగున్నవాళ్లు లక్షమంది వున్నారు. నా అభినయం చూసో, నాపాట వినో, నా అందం మెచ్చుకునో, నన్ను చిన్నప్పట్నించి ఆదరించి అభివృద్ధిలోకి తెచ్చినవాళ్లు. వాళ్లెవరేనా వస్తారనుకో. ఏమనను? ఇదంతా అనుశ్రుతంగా వస్తూన్న ఆచారం వృత్తి

వ్యసనం. డబ్బులేక కాదు చేసేపని చేస్తూంట' అంది రంగసాని.

'నిజమేమరి-కాని కాస్త కుడీ ఎడమా వుండాలి' అంది రోజా.

'కబుర్లకేంగాని నీవిషయం చెప్పు. ఏడాక్టరొచ్చినా వాడిచేతుల్లో ఆటబొమ్మవేనా? మాటలకీ చేతలకీ చాలాదూరం' అంది రంగసాని.

'ఇవ్వాళ డాక్టరమ్మ సెలవు. చప్పునపోవాలి. వాడితో ఏమని చెప్పను' అంది రోజా.

'సులువుగానే వుందని చెప్పు' అంది రంగసాని.

'నాకు మామూలు పడేశారు కాదు. ఈ మధ్య యింటాయన ఏపనీ చెయ్యడమే మానేశాడు' అంది రోజా.

'ఇదిగో పట్టుకెళ్లు' అని రంగసాని బీరువాలోంచి పదిరూపాయలనోటు తీసి యిచ్చింది. ఆ డబ్బుతీసుకుని రోజా డాక్టరుకోసం వెళ్ళిపోయింది.

* * *

కథ చెపుతూ చెపుతూ రాఘవరావు ఆగి పోయాడు.

'ఏం నిద్రా' అంది సూర్యకాంతం.

'అబ్బే లేదు' అన్నాడు రాఘవ.

'మరి మిగిలన కథ చెప్పరేం' అంది కాంతం.

'ఇంకేం కథ ఐపోయింది' అన్నాడు రాఘవ.

'బాగుంది. మీరాసాహెబూ, నాగరాజూ చేపలు పట్టడంతో ప్రారంభించిన కథ భోగం రంగసాని మేడెక్కించన్న మాట. చెపుదురూ వాళ్ళంతా ఏమైపోయారు' అంది కాంతం.

'ఏమౌతారు? ఒకరికి తెలియకుండా మరొకరు డాక్టరు దగ్గరికి చేరుకున్నారు గూడ్సు బండిలా' అన్నాడు రాఘవ.

'అయితే డాక్టరేం చేశాడు?' అంది కాంతం.

'తన దగ్గరకొచ్చిన యీ అభాగ్యులందరికీ శ్రీరంగనీతులు చెప్పిచెప్పి, మందు లియ్యడం అయిపోయాక నర్సు గదిలోకి వెళ్ళిపోయాడు' అన్నాడు రాఘవ.

'గొప్ప డాక్టరే' అంది కాంతం.

'మరి కాకపోతే, మన దేశంలోనా? సంఘమనే వైకుంఠపాళీలో పరమపదానికి పోయే నిచ్చెనకి బదులు, నరకానికి దింపే ఆదిశేషువులా తయారవుతున్నారు యీ డాక్టర్లు' అన్నాడు రాఘవ.

'మా గొప్పకథ చెప్పారుకదూ, నిద్రదండగ' అంది కాంతం.

'ఓసి పిచ్చిపిల్లా! దీన్నే గొలుసుల కథ అంటారు. మన సంఘంలో ప్రకృతిసిద్ధంగా ఏర్పడిన ఏనుగుమెలతలకథ కళ్లు తెరిచిచూస్తే మనకో మీరా, రంగరాజుకాపూ, కలీమున్నిసా, దాని మొగుడు ముస్తాఫా, నాగరాజూ, మాణిక్యం, రత్నాబీగం, గుమస్తా, అతను ప్రేమించిన పిల్లా, బంగారీ, మిలిటరీలోకి పోయిన దాని మొగుడూ, భోగంరంగసానీ, శెట్టీ, అతని నాలుగోభార్యా, డాక్టరూ, రోజా, ఏమీ సంపాయించని దాని పెనిమిటీ, ప్రతినిత్యం రాత్రిళ్ళు రోడ్డుమీద మనకు కనిపిస్తూనే వుంటారు. కామమనో, డబ్బు అనో, వ్యసనమనో, వృత్తి అనో, అలవాటనో, ప్రేమ అనో, మోహమనో, ఏదో సాకు చెప్పి స్త్రీ వెనకాల పురుషుడూ, పురుషుని వెనకాల స్త్రీ అల్లా నడుస్తూనేవుంటారు. ఏమిటో దిక్కుమాలిన ప్రపంచం' అన్నాడు రాఘవ.

'ఏదో కథ చెపుతానంటే సరేనన్నాను' అంది కాంతం.

'పోనీలే. యిక్కడ్నుంచి జరిగే కథల్ని చెప్పడం మానుకుంటాలే' అన్నాడు రాఘవ.

'మీకథల గొడవ నాకెందుకుకాని, నాకో పదిరూపాయిలిద్దురూ' అంది కాంతం.

'ఏదైనా డాక్టరవసరం వుందా నీక్కూడా?' అన్నాడు రాఘవ.

'మీలా నేను కాదు' అంది కాంతం.

'రేపిస్తాలే' అన్నాడు రాఘవ.

అప్పటికే పొద్దుపోవడంవల్ల కాంతానికి నిద్ర పట్టేసింది. రాఘవరావు మంచంమీంచి నిర్మలమైన ఆకాశంకేసి చూస్తూ ఏదో ఆలోచిస్తున్నాడు. మేఘాలు చంద్రుణ్ని ముద్దుపెట్టుకుంటూ ఆహ్లాదంగా విహారం చేస్తున్నాయి. ఆ నిశ్చల వాతావరణంలో ఆలోచనలు బారులు తీసి పందెపుగుర్రాల్లా పరుగులుపెట్టాయి.

మానవుడెంత సృష్టి కాముకుడు? ఎన్ని ఉద్యమాలు లేస్తున్నాయి. కాని మానవ అవసరాల కోసం ఏర్పాటైన అన్నివ్యవస్థల్లోకీ యీ వ్యవస్థ మహాచెడ్డ గొప్పది. దీన్ని రూపుమాపితేనే కాని సమాజం వృద్ధిలోకి రాదు. మీరా కలిమున్నిసాలు, నాగరాజు రత్నాబీగములు, రోజా

డాక్టరూ, శెట్టి రంగసామి, మంత్రులా బంగారి పెళ్ళంతా వినోలాంటి మనుష్యులే. రోజూ మన కళ్ళకి కాక్టెయిల్ పార్టీల్లోనూ సినిమాల్లోనూ ఎదురుపడి మనకేసి చూస్తూనే వుంటారు. అయితే ఒక్క విషయం. పెద్ద శేట్జీ డాక్టరు మినహా మిగిలిన వారంతా విశాఖ వారలు. శెట్టి డాక్టరు మినహా మిగిలిన వారంతా బట్టకానికి జీవనా లేనివాళ్లు. ఆఖరికి లక్ష్మి గారి వ్యాపారిక శ్రమ కాల్సి; దాంపత్యి పెళ్ళుకునదికి సిద్ధమైనది గాని గౌరవప్రదమైన కుటుంబాలకు చెందిన, దైన్యంలో ఉంది నా భార్య అని ఒక్కడూ చెప్పలేడు. ఈ విధానంలో పెళ్ళంతా అన్వేషించే కూర్పు ఆరోగ్య మైన మార్గం కాదు. పెళ్ళంతా యిదో అయి పోయారు. ఐశ్వర్యదేవతకి పోయిన అనంత కాల చక్రంలో అన్నిటికీ వాళ్లు రథచక్రాల్ని లాగుతున్నా గాలి కెరటాలకి వాళ్లు కొట్టుకు పోతూనే వుంటుంది. రంగులూ, తళుకులూ, కాక్టీ, చాలినవా మెరిసిన అవతారాలు చేసిన చేరు

చేయ్యలేవు. అయితేనేం వారి సంబంధాలు శాశ్వతమైనవా? తాత్కాలికమైనవా? కావు.

"ఇంకా నిద్రపోలేదా ఏం చేస్తున్నావు" అంది కాంతం కూర్చుంటూ లేచి.

"శేషజీ! మన పెళ్ళి అయి సరిగ్గా సంవత్సరం పూర్తి అయింది. రాస్తున్నాను ఆలోచిస్తూ వాన్నను" అన్నాడు రాఘవ.

"పాపం! కష్టపడి పుస్తకం రాస్తారు" అంది కాంతం.

"పోనీ, నేను చేసాను. నాకు భార్య దొరుకుంది. నేను భర్తనైపోయాను. ఇద్దరమూ ఒక పూరు వాళ్ళం. ఒక కులం వాళ్ళం. చిన్నప్పటి నుంచీ ఎరుగున్న వాళ్ళం. పెద్దవాళ్లు మూడుముళ్లు పూరుకున్నారు. నే యూరుకోలేక నీ అభిప్రాయాన్ని తెలుసుకుని యిక్కడకు తెచ్చి కాపురం పెట్టాను. ఇంతకూ ఏ కొత్తదనముంది?" అన్నాడు రాఘవ.

'అందుకనే మీరు మాటొచ్చినప్పుడల్లా. నిద్ర వస్తోంది లైటు ఆర్పేద్దురూ!' అంది కాంతం.



రాజకమలాల్ కళామందిర్ వారి "జాహిద్" చిత్రంలో ఒక దృశ్యం.